# మాడిపోయిన కూర

నండూరి సుబ్బారావు



పొయ్యి మీద కూర మాంచి సువాసన కొడుతోంది.

వడగాలించిన మసాలా సమపాళ్లలో కలిసింది బాగా, తయారు చేస్తున్న నాకే నోరూరిపోతోంది.

ఇంతలో 'పోస్టు' అన్న కేక వినబడింది. ఒక్క అంగలో పోస్టుమాన్ దగ్గరకు పరిగెత్తి, అతనిచేతిలో ఉత్తరం అమాంతం అందుకున్నాను. మా నాన్నకు ఈమధ్య ఒంట్లో బాగుండటం లేదన్నారు అక్కడి నుంచేనేమో! లేకపోతే పెద్దక్కయ్యకూతురు పెళ్ళికి తాంబూలాలు పుచ్చుకుంటున్నారో! ఇవి రెండూ కాక మరెక్కడి నుంచయినానా — అసలు ఈ ఉత్తరం నాకా? మా శ్రీవారికా? ఇన్ని ఆలోచనలు ఒక్క క్షణంలో ముసిరిరాగా కవరుమీద అడ్రసు చూశాను. తిరునామా నా పేరనే ఉంది. దస్తూరి కూడా బాగా పరిచయమున్నదే

పొయ్యిమీద కూర మాడిపోతుందేమో నన్న ఆలోచన కూడా లేకుండా గబగబా ఉత్తరం చింపి చూశాను. నా సంతోషం ఏమని చెప్పను. ఆ ఉత్తరం, నేననుకున్నట్లు మా నాన్న దగ్గర నుంచీ కాదు, పెద్దక్కయ్య దగ్గర నుంచీ కాదు. అందరినీ మించిన చిన్ననాటి నా క్లాసుమేటు, ప్రాణ స్నేహితురాలూ అయిన 'అరుణ' దగ్గర నుంచి. అన్నాళ్ళకిన్నాళ్ళకు నిజంగా అరుణను చూసినంత సంతోష మేసింది. కాలేజి వదిలిన తర్వాత దానిని చూడటమే పడలేదు. ఇవాళ ఎంత మంచిరోజు. నా సంతోషం ఏమని చెప్పను.

తనూ, తన భర్తా కలిసి వస్తున్నామని రాసింది. ఒక్క అరుణనే కాదు — అరుణ భర్తను కూడా చూడబోతున్నానన్నమాట.

మా క్లాసు స్టూడెంట్సులో అరుణను మించిన అందగత్తె లేదు. అందానికి మించిన వినయం. డిబేట్సులోనూ, సంగీతంలోనూ దానిని ఓడించాలని ఎంతో మంది ప్రయత్నించారు గాని అన్నిసార్లూ ప్రయత్నించడం మాత్రమే మిగిలిపోయి [illegible] నట్లు అదే ఫస్టు నెగ్గుకుంటూ వచ్చేది.

నాకు బాగా జ్ఞాపకం ఒకసారి ఇంటర్ కాలేజి కాంపిటీషన్సు అన్ని కాలేజీల మీదా మ్యూజిక్‌లో దానికే ఫస్టు ప్రైజు వచ్చినపుడు మేమంతా మాకే ప్రైజు వచ్చినంత సంబరపడి దానికి పెద్ద పార్టీ యిచ్చాము. మా కాలేజి పేరు నిలబెట్టినందుకు ప్రిన్సిపాలుగారూ, లెక్చరర్సూ, మా అరుణను పొగుడుతుంటే విద్యార్థులంతా "హిప్ హిప్ హుర్రే" అని జయజయధ్వానాలు చేస్తుంటే, మధ్యలో నిలబడ్డ అరుణ సిగ్గుతో ముడుచుకుపోయి ముఖం దాచుకున్న దృశ్యం ఇప్పటికీ నాకు గుర్తే!

అరుణ ఎవరిని పెళ్ళి చేసుకుందో. క్రికెట్ ప్లేయర్నా? పెద్ద గెజిటెడ్ ఆఫీసర్నా? లేక ఎవరైనా సినిమా హీరోనా? వీళ్ళల్లో ఎవర్ని చేసుకున్నా వాళ్ళు అరుణముందు దిగదుడుపే. మా అరుణకు నచ్చిన అతనెవరో, పెద్ద అందగాడై ఉండాలి. అతను నిజంగా అరుణకు తగ్గ అందగాడే అయితే చూడడానికి ఆ జంట ఎంత బాగుంటుంది. ఏది ఏమయినా మా అరుణ తన అందగాడితో సహా వస్తోంది. తినబోతూ రుచి అడిగినట్లు అతగాడిని గురించిన ఆలోచన లెందుకు. తెల్లవారేసరికి ఎలాగూ రాబోతున్నారుగా. ఇంతలో కూర మాడిపోయిన వాసన ముక్కుకి తగిలి అరుణకు సంబంధించిన కలలోంచి ఉలిక్కిపడి తేరుకుని, వంటింటి వైపు పరుగెత్తాను.

మావారు రాగానే ఈ సంగతి చెప్పి ఉత్తరం చూపించాను. వారు కూడా చాలా ఆనందించారు.

"మామూలు సాదాచీర కట్టుకున్నా మీ అరుణ మీ అందరికన్నా ఎంతో బావుంటుంది" అన్నారు మావారు నా పెళ్ళిలో దానిని చూసి.

"వాళ్ళ నాన్న చాలా సాధారణ కుటుంబీకుడు. ఖరీదుగల చీరలు దాని కెలా

శాస్త్రప్రయోగము • నమ్మకమైనచికిత్సము

సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యంఅనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సుస్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.

గవర్నరుపేట, విజయవాడ-2 (A.P.)

మొఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

సంప్రతించండి

మీకు కలుగబోయే సంతానము అమ్మాయా? అబ్బాయా? యేది కావాలంటే అది, మా మూలికా చికిత్సవల్ల పొందగలరు వెంటనే 2 మాసముల లోపు గర్భిణీ స్త్రీలు యీ క్రిందివారిని సంప్రదించండి

వి వి ఆర్ చౌదరి,

రిటైర్డు తహశీలుదారు,

B1/6పాతపట్టాభిపురం, గుంటూరు–6

దేహపుష్టికి ఆరోగ్యానికి

కుండేటి దీగోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్)లిమిటెడ్

మదరాసు-17.

పురుషులకు శ్రేష్టమైన యూపంకరణం

శ్రీశక్తి వేరవెల

బనియన్లు-డ్రాయర్లు

లక్ష్మీగణేశ్ వారి విశిష్టఉత్పాదన

గుంటూరు ఎగ్జిబిషన్‌లోని మా స్టాలు సందర్శించి ఉచిత బహుమతులు పొందండి

# మాడిపోయిన కూర

వస్తాయి చెప్పండి" అనేవానివి బాధగా దానివంక చూపి

మర్నాడుదయమే లేచి యింటిపనంతా చకచకా పూర్తి చేసుకుని, బాయిలర్లో నిప్పు వేసి, కాఫీ, టిఫిన్లు తయారుచేసి, నేను స్నానంచేసి డ్రస్సు చేసుకుని మా వారితో బయలుదేరాను రైలుస్టేషనుకు.

"మీ స్నేహితురాలిమీదున్న ప్రేమలో సగం నామీదున్నా నేనెంతో మురిసిపోయే వాడివి డార్లింగ్" అన్నారు కారు డ్రయివు చేస్తూన్న మా వారు దారిలో.

"చాల్లెండి. ఇప్పుడున్న మురిపెంతోనే ఉక్కిరి బిక్కిరయి పోతున్నా ఇంకా విందుకు" అన్న నా మాటకు వారు ఫకాలున నవ్వారు ఆ నవ్వులో నేనూ శృతి కలిపాను

"ఏమిటి విశేషం. నీలంరంగు చీరా అదేరంగు చోళీ వేసుకున్నావు స్పెషలుగా" అన్నారు వారు.

"ఆరంగంటే మా అరుణకు చాలా ఇష్టం" అంటుండగానే స్టేషను వచ్చేసింది.

కారు ఒక పక్కగా పార్కుచేసి వచ్చారు; ఇద్దరం ప్లాటుఫారం మీది కెళ్లాం. ఒక పెద్ద క్రికెట్ ప్లేయర్ని రిసీవు చేసుకునే పోజులో నిలబడ్డారు మావారు. రైలు రావడం క్షణం ఆలస్యమయితే యుగం గడిచినంత బాధగా వుంది నాకు. మూడేళ్ల క్రితం నా పెళ్లిలో చూశాను అరుణను.

దూరంగా రైలు రెక్క వంగింది. అంటే అరుణకూ, అరుణ భర్తకూ స్వాగతం యిచ్చిందన్నమాట ఆ సిగ్నలు.

రైలు పొగ ..

రైలు ఇంజను...

పొడుగాటి రైలు హోరుమని శబ్దం చేసుకుంటూవచ్చి ప్లాటుఫారంమీద ఆగింది. నా చూపులు ఫస్టుక్లాసు మీదే నిలిచి పోయాయి మావారు ఒక్కొక్క పెట్టెనూ పరికించి చూస్తున్నారు ఇంతలో ఎవరో వెనుకనుంచి నా వీపుమీద చెళ్లుమనిపించారు. వెనక్కి తిరిగి చూశా. మొదటిలో గుర్తు పట్టలేదు గాని తర్వాత నా కళ్లను నేనే నమ్మలేకపోయాను.

అది నిజంగా నా అరుణేనా? నా ఊహా సుందరేనా? మూడేళ్లలో ఎంత పెద్ద మార్పు రా. పండలేదు గాని చూపులకు మాత్రం తలపండిన ముసలమ్మ కంటే అన్యాయంగా మేకప్ అదీన్నూ వంటినిండా నగలూ, మధ్యపాపిడి, ముత్తయిదువ ముడి, రూపాయంత కుంకంబొట్టు. వీటన్నిటికీ మించి, పక్కన అరవయ్యేళ్ల ముసలాయన దగ్గుతూ కనిపించారు.

"ఈమే నా ఫ్రెండు విమల. వీరు దీని భర్తగారు" అని మా యిద్దరినీ ముసలాయనకు పరిచయం చేసింది

"మీ మామగారా... లేక మామగారి తండ్రా" అన్నాను రహస్యంగా అరుణతో.

"కాదు మావారే... మీ ఆయన పెద్ద డాక్టరటగా. చూపిద్దామని తీసుకొచ్చా" అంది నిర్మలంగా చిరునవ్వు నవ్వుతూ.

నాకు మూర్ఛ వచ్చినంత పనయి కళ్లు గిరగిర తిరిగాయి. ఆ ప్లాటుఫారంమీద పడి పోతానేమో ననిపించింది

"అదికాదే—" అని ఏదో అడగబోతున్న నన్ను కనుసౌజ్ఞతోనే వారించి,

"ఏమీ మాట్లాడొద్దు ముందు ఇంటికి పద" అంది ఆజ్ఞాపిస్తున్నట్లు

దారి పొడుగునా నా కెన్నో- ఎన్నెన్నో ఆలోచనలు మా యింటి ముందు కారు ఎప్పుడాగిందో కూడా నాకు తెలియదు.

ఒంటరిగా చూసి అరుణను అడిగాను "ఏమిటే యిది" అని.

అది మెల్లగా నవ్వి "నాన్న పోయారు తెలుసుగా. కట్నమిచ్చుకునే స్థితిలేక ఒంటరిగావున్న నన్ను వీరు కరుణించి పెళ్లి చేసుకున్నారు. ఏమేవ్ విమలా ఇప్పుడు నేను నలుగురు బిడ్డల తల్లినీ... అయిదులక్షలకు అధిపతినీ! తెలుసా?" అంది.

అంతే! పొయ్యిమీద మాడిపోయిన కూర జ్ఞాపకమొచ్చి అలాగే కూలిపోయా!!

# మనసు

చెడు వున్నప్పుడే మంచికి విలువ!
చీకటి వున్నప్పుడే వెలుతురుకి విలువ!
వేడి వున్నప్పుడే వెన్నెలకి విలువ!
పాపం వున్నప్పుడే పుణ్యానికి విలువ!
పామర ఉన్నప్పుడే పండితునికి విలువ!
అన్యాయం వున్నప్పుడే న్యాయానికి విలువ!
కష్టం వున్నప్పుడే సుఖానికి విలువ!
'మనసు' వున్నప్పుడే మనిషికి విలువ!!

– న్యాయపతి కమలా రాంజీ